నమస్తే తెలంగాణ
నాగర్‌కర్నూల్
5 | మహబూబ్‌నగర్, బుధవారం 1 మే 2024 | NAGARKURNOOL

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌నా గర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిఆ ర్ఎస్‌ప్రవీణ్‌కుమార్

మీ గొంతును ఢిల్లీలో వినిపిస్తా..

- చెప్పులు కుట్టే చేతులు చరిత్ర రాయాలి
- మాదిగలనువిస్మ రించిన కాంగ్రెస్ సర్కారు
- బీఆర్ఎస్‌నా గర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిఆ ర్ఎస్‌ప్రవీణ్ కుమార్

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 30 : 'మీరు ఎందరికో అవకాశమిచ్చి పార్లమెంట్‌కు పంపారు కానీ.. మీ కలలను వారు నెరవేర్చలేదు.. అందుకే ఈసారి నన్ను ఆశీర్వదించి ఈవీఎంలో కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి.. ఢిల్లీ గడ్డపై మీ గొంతుకను వినిపిస్తాను' అని బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలను విస్మరించిందని, వారి సత్తా ఏంటో ఈ ఎన్నికల్లో చూపాలని ఆయన పిలుపునిచ్చారు. మాదిగల రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలే, అంబేద్కర్, జగ్జీవన్‌రాం జయంతి ఉత్సావాల సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మార్పీఎస్ నాయకుడు లక్ష్మయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్‌పీ హాజరై మాట్లాడుతూ.. తాను ఎంపీగా గెలిచాక పనిచేయకపోతే కొల్లాపూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో రాళ్లతో కొట్టండన్నారు. ఆర్ఎస్‌పీ మాట్లాడుతుండగా కరెంట్ పోయింది. దీంతో స్పందించిన ఆయన 'నేను ఎప్పుడు మాట్లాడినా కరెంట్ పోతది.. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత పాలన' అని అసహనం వ్యక్తం చేశారు. మన బిడ్డలు ప్రపంచంలో అగ్రగామిగా ఎదిగేందుకు తనను పార్లమెంట్‌కు పంపాలని.. అంత వరకు పాటల ద్వారా ఆమనగల్లు, కల్వకుర్తి, అచ్చంపేట ప్రాంతాల్లో తిరుగుతూ ప్రజా చైతన్యం చేయాలని కవి, ప్రముఖ గాయకుడు గిద్దె రాంనర్సయ్యకు సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో నాలుగులక్షలమంది మాదిగలున్నారని గుర్తు చేశారు. ఆడబిడ్డల కండ్లల్లో కన్నీటిని చూడలేక నెలకు రూ.2.40లక్షల జీతాన్ని వదులుకొని రాజకీయాల్లోకి వచ్చానన్నారు. గురుకులాల కార్యదర్శిగా తన ఆధ్వర్యంలో ఉన్నత స్థాయికి ఎదిగిన పలువురు విద్యార్థుల ఫొటోలు, వారి జీతాలను సభికులకు వివరించారు. 'మీ బిడ్డలు నాలాగా ఎదగాలనుకుంటే మే 13న కారు గుర్తుకు ఓటేసి, వేయించి నన్ను గెలిపించండి' అని అభ్యర్థించారు. బీజేపీ అభ్యర్థి భరత్‌కు అనుభవం లేదని.. స్థానికేతరుడైన మల్లు రవికి రెండుసార్లు అవకాశమిస్తే ఒరగబెట్టిందేమీ లేదన్నారు. మన బిడ్డలు కూలీలు కారాదని, చెప్పులు కుట్టే చేతులు చరిత్ర రాయాలన్నారు. అనంతరం కవి, గాయకుడు మీసాల రాము ఆర్ఎస్‌పీపై రచించి పాడిన పాటల సీడీని ఆవిష్కరించారు. కవి, గాయకుడు గిద్దె రాంనర్సయ్య పాడిన పాటలు ఆలోచింపజేశాయి. సమావేశంలో మాదిగల రాజకీయ ఐక్యవేదిక చైర్మన్ విజయ్, బుడగజంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మణ్యం, మాజీ జెడ్పీటీసీ జంబులయ్య, రాము మాదిగ, రవి, కృష్ణ, రామకృష్ణ, డీకే మాదిగ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

మీ బిడ్డగా ఆశీర్వదించండి..

ఆర్టీసీ బస్సులో మహిళతో మాట్లాడుతున్న ఆర్ఎస్‌పీ

చిన్నంబావి, ఏప్రిల్ 30 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం బస్సులో ప్రయాణించారు. పెబ్బేర్ నుంచి కొల్లాపూర్‌కు వెళ్తున్న ఆర్ఎస్‌పీ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. దగడపల్లి నుంచి చిన్నంబావి వరకు ఆర్టీసీ బస్సులో ఎక్కి ప్రయాణికులతో మాట్లాడారు. తనను ఆశీర్వదించి గెలిపిస్తే పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. మీ బహుజన బిడ్డగా వచ్చి ఓట్లు అభ్యర్థిస్తున్నానని.. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అబద్ధపు హామీలతో మోసం చేసే పార్టీలను నమ్మవద్దని మహిళలను కోరారు. లక్ష్మీపల్లి స్టేజీ వద్ద వృద్ధురాలిని స్వయంగా చేయి పట్టుకొని బస్ నుంచి కిందికి దించారు. అనంతరం తన వాహనంలో కొల్లాపూర్‌కు వెళ్లారు.

చారకొండలో కార్యకర్తలతో మాట్లాడుతున్నబీఆ ర్ఎస్‌జి ల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- కందనూలు గడ్డపై గులాబీ జెండాఎగు రవేద్దాం
- బీఆర్ఎస్‌నా గర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు

చారకొండ/లింగాల, ఏప్రిల్ 30 : పార్లమెంట్ ఎన్నికల్లో కందనూలు గడ్డపై గులాబీ జెండాను ఎగురవేద్దామని బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. మంగళవారం చారకొండ, లింగాల మండలం మగ్దుంపూర్ చౌరస్తాలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గారడీ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ మోసపోతామన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి.. వందరోజులు దాటినా అమలు చేయడం లేదన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధిని కేసీఆర్ చేసి చూపించారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. సర్కారుపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని, బీజేపీకి తెలంగాణలో స్థానం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ పూర్వవైభవం వచ్చిందని, లోకసభ ఎన్నికల్లో గులాబీ పార్టీ గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు అధైర్యపడకుండా.. సైనికుల్లాగా పని చేసి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, లింగాల సింగిల్‌విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జగపతిరావు, మాజీ సర్పంచులు శ్రీను, రాజూనాయక్, బీఆర్ఎస్ నేతలు కేటీ తిరుపతయ్య, యాదయ్యగౌడ్, కాశీనాథం, జయంత్‌రెడ్డి, కోనేటి తిరుపతయ్య, శ్రీనివాసులు, నాగేశ్వర్, పర్వతాలు, కమలాకర్‌రావు, జంగయ్య, రామకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



'కారే రావాలంటున్నారే' అనే పాటకు గిరిజనులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న మర్రి జనార్దన్‌రెడ్డి

సర్కారువి బోగస్ మాటలు

- విశ్వాసం కోల్పోయినందుకేదేవు ళ్లపై ఒట్లు
- మహాలక్ష్మితో చిచ్చు..
- ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తిమ్మాజిపేట, ఏప్రిల్ 30 : అధికారం చేపట్టిన ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని, ఈక్రమంలోనే మళ్లీ నమ్మకం కలిగించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్లపై ఒట్లు వేస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కు మద్దతుగా మంగళవారం మండలంలోని ఆర్‌సీతండా, ఆవంచ, మారేపల్లి, ఇప్పలపల్లి, మరికల్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఐదునెలలైనా వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. ప్రజలను మభ్య పెట్టడానికి ఎక్కడికెళ్తే అక్కడి దేవుడిపై ఒట్లు వేస్తూ.. కేసీఆర్‌పై తిట్ల దండకం చదువుతున్నారన్నారు. సీఎం రేవంత్‌వన్నీ బోగస్ మాటలేనని స్పష్టం చేశారు. కేసీఆర్ అమలు చేసిన పథకాలే ఇప్పుడు రాష్ట్రంలో కొనసాగుతున్నాయని, కాంగ్రెస్ చేసింది శూన్యమన్నారు. బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అని చెప్పి.. బస్సుల సంఖ్యను తగ్గించి కొట్లాటలు పెడుతున్నారని ఆరోపించారు. 70 ఏండ్ల వయసులోనూ కేసీఆర్ ప్రజల మధ్య ఉంటూ వారికి భరోసానిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, వైస్ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, హుస్సేని, స్వామి, వెంకటస్వామి పాల్గొన్నారు.

రూ.2.36లక్షలు స్వాహా..

- బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు

తిమ్మాజిపేట, ఏప్రిల్ 30 : అకౌంట్‌లోని డబ్బులను తీసుకుందామని బ్యాంక్‌కు వెళ్లిన వ్యక్తి.. తన ఖాతాలో డబ్బులు లేవని తెలియడంతో నిర్ఘాంతపోయాడు. వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసిన ఘటన తిమ్మాజిపేట మండలం అప్పాజిపల్లిలో చోటుచేసుకున్నది. ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. అప్పాజిపల్లికి చెందిన రైతు బోయ వెంకటేశ్‌కు తిమ్మాజిపేట యూబీఐలో ఖాతా ఉన్నది. కాగా అతని అకౌంట్‌లో రూ.2.36లక్షలకు పైగా డబ్బులున్నాయి. అయితే అతడు ఏప్రిల్ 25న డబ్బులు తీసుకుందామని బ్యాంక్‌కు వెళ్లగా, ఖాతాలో డబ్బులు లేవని సిబ్బంది చెప్పడంతో అవాక్కయ్యాడు. వెంటనే బ్యాంక్ స్టేట్‌మెంట్ తీసుకోగా ఫిబ్రవరి 26 నుంచి మార్చి 3 వరకు పలు దఫాలుగా అతని ఖాతా నుంచి మొత్తం నగదు వేరే అకౌంట్‌కు బదిలీ అయినట్లు గుర్తించారు. వెంకటేశ్ మొబైల్‌లో ఉన్న రెండు యూపీఐల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ అయినట్లు తెలిసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పెబ్బేరులో ప్రచారంని ర్వహిస్తున్న మాజీమ ంత్రిని రంజన్‌రెడ్డి

మరోసారి మోసపోవద్దు

- హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్
- మతతత్వ బీజేపీకి ఓటేస్తే ఒరిగేదేం లేదు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

పెబ్బేరు, ఏప్రిల్ 30 : గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన పొరపాటును పార్లమెంట్ ఎన్నికల్లోనైనా సరిదిద్దుకోవాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సూచించారు. మంగళవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెబ్బేరులో జూరాల క్యాంప్‌లోని క్రీడా మైదానంలో ప్రచారం నిర్వహించారు. వాకర్స్, క్రీడాకారులతో కాసేపు ఆటలాడి ఉత్సాహపరిచారు. అనంతరం పట్టణంలోని పలు వార్డుల్లో కాలినడకన తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల్లో తనకు ఓటేయకపోయినా ఫర్వాలేదని.. ఎంపీ ఎన్నికల్లోనైనా బీఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఎక్కువ సీట్లొస్తే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయించే వీలుంటుందన్నారు. హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్‌కు, మతతత్వ బీజేపీ పార్టీకి ఓటేస్తే ఒరిగేదేమీ లేదని ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, కౌన్సిలర్లు రామకృష్ణ, ఎల్లారెడ్డి, పార్వతి, సుమతి, నాయకులు శంకర్ నాయుడు, విశ్వరూపం తదితరులు పాల్గొన్నారు.

మోసగించి గద్దెనెక్కిన కాంగ్రెస్

గోపాల్‌పేట, ఏప్రిల్ 30 : ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ మాటలు నమ్మి మరోమారు మోసపోయేందుకు ప్రజలు సిద్ధంగా లేరని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తరపున మండలంలోని తాడిపర్తిలో రోడ్ షో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ సర్కారు పనిచేసిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే నాయకుడు, స్థానికుడైన ఆర్ఎస్ ప్రవీణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాగా ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. అభ్యర్థి గెలుపునకు పార్టీ శ్రేణులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేయాలన్నారు. కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, గొర్రెలకాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమూర్తియాదవ్, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అడ్డాకుల తిరుపతియాదవ్, కోఆప్షన్ సభ్యుడు మతీన్, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాలరాజు, యూత్ మండల అధ్యక్షుడు రాజేశ్ ఆచారి, ఆయా గ్రామాల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

తాడిపర్తిలో మాట్లాడుతున్నని రంజన్‌రెడ్డి

కరువును తెచ్చింది కాంగ్రెస్సే..

- ఆరు గ్యారెంటీలు ఆర్భాటానికే..
- అక్షింతలు పంపితే ఓట్లు వేస్తారా?
- మళ్లీ అధికారంలోకి రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే..
- మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి
- హాని చేసే కంపెనీలను రాన్వివం : పట్నం నరేందర్‌రెడ్డి

సర్జఖాన్‌పేట్‌లో మాట్లాడుతున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

కోస్గి, ఏప్రిల్ 30 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే కరువును వెంట తీసుకొచ్చిందని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి కోస్గిలోని సర్జఖాన్‌పేట్ నుంచి శ్రీకారం చుట్టారు. మంగళవారం సర్జఖాన్‌పేట్, తోగాపూర్, నాచారం, చంద్రవంచ, కొత్తపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించిగా ప్రజలు భారీగా హాజరై స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె మట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఐదు నెలలు గడిచినా హామీల అమలులో విఫలమైందన్నారు. తొమ్మిదేండ్లు రాష్ట్రాన్ని కేసీఆర్ అద్భుతంగా పాలించారని.. రేవంత్‌రెడ్డికి ప్రభుత్వాన్ని నడిపించడం చేతకావడంలేదని ఎద్దేవా చేశారు. రైతుబంధు అడిగితే ఓ కాంగ్రెస్ మంత్రి చెప్పుతో కొడ్డతమని అంటున్నడు. రూ.2లక్షల రుణమాఫీ ఆగస్టు 15లోగా చేస్తామని రేవంత్‌రెడ్డి మరో మోసపూరిత మాట చెబుతున్నాడన్నారు. కల్యాణలక్ష్మి లేదు.. తులం బంగారం లేదు.. రూ.4వేల పింఛన్ లేదు.. రూ.500కే గ్యాస్ సిలిండర్ లేదని గుర్తు చేశారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో రేవంత్ ప్రజలను తప్పుదోవ పటిస్తున్నారన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష అని అన్నారు. బీజేపీ దేవుళ్ల పేరుతో ఓట్లు అడుగుతున్నదని, అక్షింతలు పంపిస్తే ఓట్లు వేస్తారా? అని ప్రశ్నించారు. అన్నం పెట్టే నాయకుడు కావాలో.. అక్షింతలు పంపే నాయకుడు కావాలో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పట్నం మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక కొడంగల్‌కు చేసిందేమీలేదన్నారు. దుద్యాల్ మండలం లగచర్లలో ఫార్మా కంపెనీలను తీసుకొస్తే.. కలుషితాలతో ప్రజలు నష్టపోతారనే విషయం ఆయనకు తెలియదా అని ప్రశ్నించారు. హాని చేసే కంపెనీలను కొడంగల్‌కు రానివ్వమని, ధర్నాలు చేసైనా అడ్డుకుంటామన్నారు. కాంగ్రెస్ కేసీఆర్‌కు మించిన పాలన చేస్తుందనుకుంటే.. కిరణ్‌కుమార్‌రెడ్డి పాలనకంటే ఘోరంగా ఉందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో కొడంగల్ ఎన్నికల ఇన్‌చార్జి వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రంథాలయాల సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రామకృష్ణ, వైస్ఎంపీపీ సాయిలు, కౌన్సిలర్లు జనార్దన్‌రెడ్డి, బందెప్ప, కోస్గి బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు వెంకట్ నర్సింహులు పాల్గొన్నారు.

పాలమూరులో గంటసేపు కరెంట్ కట్

- చీకట్లోనే బీఆర్ఎస్ నేతల మీటింగ్
- సర్కారుపై శ్రీనివాస్‌గౌడ్ ఆగ్రహం

చీకట్లోనే సమావేశం కొనసాగిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 30 : కాంగ్రెస్ పాలనలో పవర్ ప్రాబ్లమ్స్ ఎక్కువయ్యాయి. మంగళవారం రాత్రి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. అయితే మీటింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే కరెంట్ పోయింది.. దాదాపు గంటసేపటి వరకు పవర్ రాలేదు. దీంతో చేసేది లేక చీకట్లోనే సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలతో జనం, రైతులు సతమతమవుతున్నారని శ్రీనివాస్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అంధకారంగా కాంగ్రెస్ మార్చుతున్నదని ధ్వజమెత్తారు. కరెంట్ సరఫరాలో కోతలు విధిస్తున్నా రాష్ట్ర మంత్రులు మాత్రం అసలు ఒక్క నిమిషం కూడా కరెంట్ పోవడం లేదని అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటలు వెలుగులు విరజిమ్మాయని గుర్తు చేశారు. వ్యవసాయానికి ఉచితంగా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు. నాటి పాలనకు.. నేటి పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉన్నదని ఎద్దేవా చేశారు. గ్యారెంటీల పేరుతో జనాలను మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వానికి ఎంపీ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

పదిలో బాలికలదేహ వా

- రాష్ట్రంలో నారాయణపేటకు 15వ స్థానం
- జోగుళాంబ గద్వాలకు 32వ స్థానం
- జూన్ 3వ తేదీనుంచి సప్లిమెంటరీపరీ క్షలు
- ఫలించనివిదా ్యశాఖ చర్యలు
- నాలుగు జిల్లాల్లోనూ పడిపోయినఫ లితాలు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ) : పదో తరగతి ఫలితాల్లో అమ్మాయిల హవా కొనసాగింది. విద్యాశాఖ మంగళవారం వెల్లడించిన ఫలితాల్లో రాష్ట్రంలోనే నారాయణపేట 15వ స్థానంలో నిలువగా, గద్వాల 32వ స్థానంలో నిలిచింది. ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలను సాధించిన ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉన్నతాధికారులు అభినందించారు.

సత్తాచాటిన బాలికలు..

గత మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరిగాయి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగా పరీక్షలు జరుగగా ఫలితాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రుల ఉత్కంఠకు తెరపడింది. ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలువగా.. నారాయణపేట 93.13 శాతంతో 15వ స్థానంలో.. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మొదటిస్థానంలో నిలిచింది. నాగర్‌కర్నూల్ (91.57శాతం) 23వ స్థానం, మహబూబ్‌నగర్ (89.47) 28వ స్థానం, వనపర్తి(86.93) 29వ స్థానం, గద్వాల (81.38) 32వ స్థానంలో నిలిచాయి. ఐదు జిల్లాల్లోనూ బాలికలే అధిక శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులతోపాటు హెచ్ఎంలు, ఉపాధ్యాయులను డీఈవోలు, కలెక్టర్లు అభినందించారు. నాగర్‌కర్నూల్‌జిల్లాలో 78 పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. గతేడాది కంటే 1.5 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఫలితాలతో పాటు రీ కౌంటింగ్, సప్లిమెంటరీ పరీక్షల తేదీలను కూడా విద్యాశాఖ ప్రకటించింది. పదిహేను రోజుల్లో సబ్జెక్టుకు రూ.500చొప్పున ఫీజు చెల్లించి రీకౌంటింగ్ చేయించుకోవచ్చు. జవాబు పత్రం ఫొటో కాపీ కోసం రూ.వెయ్యి చెల్లించాల్సి ఉంటుంది. ఇక సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు ఉదయం 9:30 నుంచి 12:30గంటల వరకు నిర్వహించనున్నారు. వందశాతం ఉత్తీర్ణత కోసం విద్యాశాఖ చేపట్టిన చర్యలు పూర్తిస్థాయిలో ఫలించలేదు. నారాయణపేట 15వ స్థానంలో నిలువగా.. మిగిలిన నాలుగు జిల్లాలో 20కంటే దిగువ స్థానంలో పడిపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. బాగా చదివే విద్యార్థులపై శ్రద్ధ ఉంచి.. వెనుకబడిన వారిని పట్టించుకోకపోవడానికి ఉమ్మడి పాలమూరు ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలలు సైతం ఇదే ఒరవడి కొనసాగించాయి.

జిల్లాల వారీగా పది ఫలితాల వివరాలు..

జిల్లా	హాజరైన విద్యార్థులు	ఉత్తీర్ణులైన బాలురు	శాతం	ఉత్తీర్ణులైన బాలికలు	శాతం	మొత్తం ఉత్తీర్ణత	శాతం
నారాయణపేట	7,655	3,274	90.99	3,855	95.02	7,129	93.13
నాగర్‌కర్నూల్	10,507	4,695	90.20	4,926	92.91	9,621	91.57
మహబూబ్‌నగర్	12,673	5,604	87.34	5,734	91.64	11,338	89.47
వనపర్తి	6,888	2,933	84.02	3,055	89.93	5,988	86.93
జోగుళాంబ గద్వాల	7,175	2,763	78.67	3,076	83.97	5,839	81.38

గద్వాల కాంగ్రెస్‌లో కలవరం

- తన ఫొటో లేకుండా పోస్టర్లు, స్టిక్కర్లతో ప్రచారం చేస్తున్నారంటూ వాగ్వాదం
- ఎంపీ అభ్యర్థి మల్లురవిని ప్రశ్నించిన సీనియర్ నాయకుడు
- సదరునేత ఇమేజ్‌ను తగ్గించేందుకు జెడ్పీ చైర్‌పర్సన్ వర్గం యత్నం?

గద్వాల రూరల్/అర్బన్, ఏప్రిల్ 30 : గద్వాల కాంగ్రెస్‌లో కలవరం మొదలైంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కొన్ని రోజులు గడవకముందే.. గద్వాలలో ఇప్పటికే పలుమార్లు కాంగ్రెస్ నాయకులు ఘర్షణ పడి పార్టీ పరువును రోడ్డుకు ఈడుస్తున్నారని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. కాగా, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో నియోజకవర్గ సీనియర్ నాయకుడు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. పది రోజుల కిందట ఎంపీ ఎన్నికలకు సంబంధించిన డోర్, వాల్ పోస్టర్లు, స్టిక్కర్లు తన ఫొటోతో జెడ్పీ చైర్‌పర్సన్ సరిత క్యాంపు కార్యాలయానికి వచ్చాయన్నారు. కానీ, వాటిని కాదని తన ఫొటో లేకుండా సపరేట్‌గా మళ్లీ తెప్పించి ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలకు ఇవ్వడం ఏంటని ఎంపీ అభ్యర్థిని ప్రశ్నించారు. ఈ క్రమంలో బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ వర్గాలకు మధ్య వాగ్వాదం జరిగింది. గద్వాలలో కాంగ్రెస్ పార్టీకి జీవం పోసిన చంద్రశేఖర్‌రెడ్డి ఫొటో లేకుండా పోస్టర్లు, స్టిక్కర్లు ఏర్పాటు చేయడం ఏంటని ఎంపీ అభ్యర్థిని ప్రశ్నించాడు. బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఇమేజ్‌ను తగ్గించేందుకు జెడ్పీ చైర్‌పర్సన్ వర్గం యత్నిస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల అనంతరం చంద్రశేఖర్‌రె